సామాన్యుడి ఆయుధం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ప్రజలు అస్త్రం

ANDHRA PRADESH

పేజీలు : 8

prajalaastram999@gmail.com

విలేకరులు కావలెను..


అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 286 పేజీలు: 8 శనివారం 1 -3-2025 వెల: 5/రూ -

# 'స్వర్ణాంధ్ర-2047'

# దిశగా తొలి అడుగు



చంద్రబాబు 1990వ దశకంలోనే విజన్ 2020 డాక్యుమెంట్‌ను రూపొందించారు. అది సాకారమైంది. ఇప్పుడు... 2024లో 'స్వర్ణాంధ్ర 2047'కు శ్రీకారం చుట్టి రాష్ట్రాభివృద్ధికి మార్గనిర్దేశం చేశారు. స్థిరమైన వృద్ధిరేటు, తలసరి ఆదాయం పెంపు... అభివృద్ధి ఫలాలను అణగారిన వర్గాలకు అందించడం ద్వారా పేదరిక నిర్మూలనే దీని లక్ష్యం. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా మా ప్రభుత్వం పనులు మొదలుపెట్టింది.

- పయ్యావుల కేశవ్, ఆర్థిక మంత్రి

రాష్ట్ర పునర్నిర్మాణం, ఆర్థిక వృద్ధి లక్ష్యం

రూ.3.22 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్

అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం

మూలధన వ్యయానికి రెట్టింపు నిధులు

'సాగు' వృద్ధికి రూ.29 వేల కోట్లు

'తల్లికి వందనం' కోసం 9,400 కోట్లు

'అన్నదాత సుఖీభవ'కు కేటాయింపులు

2లో



## బీజేపీ దళిత వ్యతిరేకి

షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌లో ఖాళీలను భర్తీ చేయాలి: రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ: షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్‌లో కీలకమైన పోస్టులు ఖాళీగా ఉండడం పట్ల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,

- మిగతా 2వ పేజీలో



2లో

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అండ

ప్రోత్సాహకాలపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం

నెలాఖరులో రూ.300 కోట్ల బకాయిల విడుదల: శ్రీధర్‌బాబు



## పోసానికి 14 రోజుల రిమాండ్

- రాత్రి 9.30 నుంచి తెల్లవారుజాము వరకు వాదనలు
- పోసాని తరఫున వాదనలు వినిపించిన మాజీ ఏఏజీ పొన్నవోలు
- డిఫెన్స్ వాదనలతో ఏకీభవించిన మెజిస్ట్రేట్.. ఎట్టకేలకు 111 బీఎన్ఎస్ సెక్షన్ తొలగింపు
- రాజంపేట సబ్ జైలుకు తరలింపు.. కోర్టు వద్ద ఉత్కంఠ

రాయచోట: సినీ నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు. గురువారం రాత్రి 9 గంటలకు పోలీసులు కృష్ణ మురళిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ పోసాని చేసిన వ్యాఖ్యలపై స్థానిక జనసేన నేత ఫిర్యాదు మేరకు ఆయనపై అక్రమ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోసాని తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లను ప్రస్తావిస్తూ, ఈ సెక్షన్లు ఆయనకు వర్తించవని వివరించారు. సంబంధం

- మిగతా 2వ పేజీలో

## జనాభా ప్రాతిపదికన

# లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర

దీంతో ఉత్తరాది రాష్ట్రాలకే భారీగా ప్రయోజనం

దక్షిణాది ఓట్లతో పనిలేకుండా గెలవాలని ఎత్తుగడ

జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికే శిక్ష

ఇప్పటికే పన్నుల వాటాలో తెలంగాణకు అన్యాయం

మేం రూపాయిస్తే 42 పైసలే వెనక్కి వస్తోంది

బిహార్‌కు రూ.7.60, యూపీకి రూ.3 ఇస్తున్నారు

మోదీ కుట్రను కచ్చితంగా తిప్పికొడతాం

ఇతర భాషలను బలవంతంగా రుద్దితే ఊరుకోం

విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్, : దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటు సీట్లను పెంచకుండా శిక్షించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అలా జరిగితే దక్షిణాది రాష్ట్రాల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దక్షిణాది సీట్లు తగ్గవంటూ అమిత్ షా చెబుతున్నారని, పెంచబోమన్న లాజిక్ అందులో కనబడుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరాది బీమారు(బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ) రాష్ట్రాలకు సీట్లు పెంచుకుని, శాశ్వతంగా అధికారంలో ఉండాలని బీజేపీ పన్నాగం పన్నిందని ఆరోపించారు. కేంద్రం సూచనలు పాటిస్తూ

- మిగతా 2వ పేజీలో




## పక్కన తిరిగేవారిని కాదు.. పనిచేసేవారిని సిఫారసు చేయండి

- కేడర్‌తో అంతరం పెరుగుతోంది
- కార్యకర్తలను కాపాడుకోవాలి
- ఐదేళ్లు ఎన్ని హింసలు పెట్టినా, ప్రాణాలు తీసినా పార్టీతోనే ఉన్నారు
- మహానాడుకల్లా పార్టీ కమిటీలు
- బడ్జెట్‌ను జనంలోకి తీసుకెళ్లాలి
- వివేకా హత్య రాజకీయాలకు కేస్ స్టడీ క్రిమినల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి



అమరావతి: నామినేటెడ్ పదవులను మార్చి నెలాఖరులోగా భర్తీచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కమిటీల ఏర్పాటు ప్రక్రియ మే నెలలో జరిగే మహానాడు నాటికి పూర్తవుతుందన్నారు. నామినేటెడ్ పదవులకు తమ పక్కన తిరిగే వారిని

- మిగతా 2వ పేజీలో



## అవి మృతదేహాలు కావొచ్చు, కాకపోవచ్చు

ఆ ప్రాంతాల్లో బురదమట్టిని తవ్వుతున్న మైనర్లు

అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నారు.. నమ్మొద్దు

కార్మికుల గుర్తింపులో ప్రగతి ఉంటే చెప్తాం: కలెక్టర్

హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రమాదంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

- మిగతా 2వ పేజీలో

అస్త్రం
శనివారం
1 -3-2025

# ‘స్వర్ణాంధ్ర-2047’ దిశగా తొలి అడుగు



అమరావతి: సంక్షేమం... ఏడాదికి కేటాయింపులు... దీర్ఘకాలిక లక్ష్యాలు! ‘స్వర్ణాంధ్ర-2047’ సాధన దిశగా అడుగులు! కూటమి సర్కారు ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్‌కు ఇదే దిశా, దశ! రూ.3,22,359 కోట్ల భారీ మొత్తంతో 2025-26 వార్షిక బడ్జెట్ రూపుదిద్దుకుంది. పేరుకు ఇది.. ఒక్క ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జమా ఖర్చుల పద్దు! కానీ... 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా ఈ బడ్జెట్‌లో తొలి అడుగు వేశారు. అందుకు తగిన విధంగా లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. దీనికోసం ‘పది సూత్రాలు’ నిర్దేశించుకున్నారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నీటి సంరక్షణ, వ్యవసాయం-అభివృద్ధి, రవాణా సదుపాయాల మెరుగుదల, తక్కువ ఖర్చుతో ఇంధన ఉత్పత్తి, స్వచ్ఛాంధ్ర, టెక్నాలజీ విస్తృత వినియోగం, తక్కువ ధరలతో అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తుల తయారీ... ఈ పది సూత్రాలతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలని నిర్ణయించారు. ఈ దీర్ఘకాలిక ప్రణాళికకు అనుగుణంగా 2025-26 బడ్జెట్‌ను రూపొందించారు.

**మూలధన వ్యయం పెంచుతూ...**

రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన వ్యయం అవసరం. ఇప్పుడు పెట్టే మూలధన వ్యయమే (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్) రేపు సంపద సృష్టిస్తుంది. అభివృద్ధికి బాటలు వేస్తుంది. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందన్న ప్రాథమిక సూత్రాన్ని పాటించి... దీనికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసింది. జగన్ పాలనలో 60 శాతం తగ్గిన మూలధన వ్యయాన్ని కూటమి ప్రభుత్వం ఇప్పుడు గాడిలో పెట్టింది. పెట్టుబడుల వ్యయాన్ని రెట్టింపు చేసి... ఏకంగా రూ.40,635 కోట్లు కేటాయించింది. పారిశ్రామిక అభివృద్ధి, నైపుణ్యం పెంపు, ఉపాధి కల్పన... ప్రగతి సాధనకు ఇవి కీలకం. వీటి కోసం ఈ బడ్జెట్‌లో రూ.12,112 కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా... విశాఖ - చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి రూ.837 కోట్లు ఖర్చు చేయనున్నారు. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాల కోసం రూ.1400 కోట్లు, పీపీపీ విధానంలో వీజీఎఫ్ (వయబులిటీ గ్యాప్ ఫండింగ్) కోసం రూ.2,000 కోట్లు కేటాయించారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన - అజీవికా కోసం రూ.745 కోట్లు కేటాయించగా... ఐటీఐ, ఐఐఐటీ, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (కాకినాడ) కోసం రూ.210 కోట్లు ఖర్చు చేయనున్నారు. సాగు బాగుంటే... దుర్భిక్షం ఉండదు! అందుకే... వ్యవసాయం, నీటి సంరక్షణ పద్దులకు రూ.29,655 కోట్లు కేటాయించారు. ఇందులో ‘అన్నదాత సుఖీభవ’ పథకం వాటాయే రూ.6300 కోట్లు. అలాగే... ధరల స్థిరీకరణ నిధి కోసం రూ.300 కోట్లు కేటాయించారు.

సకలవర్గాల సమ్మిళిత ప్రగతి, సాధికారత... ఈ జంట సూత్రాలతో రాష్ట్ర ప్రగతిని మార్చవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా... మానవ వనరులను పెంపొందించడం... వారిని నిపుణులుగా తీర్చిదిద్దడం... పేదరిక నిర్మూలన... శుభ్రమైన పరిసరాల్లో నివాసానికి ‘స్వచ్ఛాంధ్ర’ సాధనకు సంబంధించిన పద్దులకు ఏకంగా రూ.1,42,349 కోట్లు కేటాయించింది. ఇందులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకోసమే 27,518 కోట్లు ఖర్చు చేయనుంది. తల్లికి వందనం పథకం కోసం రూ.9,407 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు కేటాయించారు. ఆర్థిక, సాంకేతిక ప్రగతితో రాష్ట్రాభివృద్ధి వేగిరమవుతుందనే ఉద్దేశంతో సంబంధిత రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వీటికి ఏకంగా 55,730 కోట్లు కేటాయించారు. అమరావతిని ‘గ్రోత్ ఇంజిన్’గా భావిస్తున్న నేపథ్యంలో... నూతన నగరాభివృద్ధికోసం బడ్జెట్‌లో రూ.6వేల కోట్లు వెచ్చించనున్నారు. ఇక... మౌలిక సదుపాయాలకు సంబంధించి మచిలీపట్నం, భావనపాడు, కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులు..

భోగాపురం, విజయవాడతోపాటు రీజనల్ ఎయిర్‌పోర్టులు, కొత్త పారిశ్రామిక నోడ్స్ కోసం రూ.605 కోట్లు కేటాయించారు. ఇంధన రంగానికి రూ.13,600 కోట్లు... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కోసం రూ.10 కోట్లు, ఆర్టీజీఎస్, సీఎం కాల్ సెంటర్ కోసం రూ.101 కోట్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం రూ.300 కోట్లు కేటాయించారు.

# జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్లు పెంచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

జనాభాను నియంత్రించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రను తప్పకుండా తిప్పికొడతామని ప్రకటించారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో రేవంత్ పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. డీలిమిటేషన్‌లో లోక్‌సభ సీట్లు తగ్గబోవని చెబుతున్న అమిత్‌షా దామాషా పద్ధతిలో ఎన్నిసీట్లు పెంచబోతున్నారో ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. లోక్‌సభ సీట్ల పెంపులో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ప్రాతిపదిక ఏమిటని అడిగారు. ఇప్పుడున్న సీట్ల దామాషానా? జనాభా దామాషానా? చెప్పకుండా తగ్గవంటూ స్పష్టత లేని సమాధానం అమిత్‌షా ఎలా ఇస్తారన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బీమారు రాష్ట్రాల సీట్లు పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల సీట్లు, ఓట్లతో పని లేకుండా శాశ్వతంగా అధికారంలో

**ఉండాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు.**

ఇది దేశంలో తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీట్ల దామాషా ప్రకారం 17 సీట్లకు ఇంకా 9 సీట్లు కలిసి మొత్తం 26 సీట్లు రావాలన్నారు. సీట్ల దామాషా కాదంటే 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని సీట్ల పెంపును ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత యాభై ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించడంతో జనాభా బాగా తగ్గిందని చెప్పారు. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు పాటించకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగిందన్నారు. ప్రస్తుత జనాభాను ప్రాతిపదికగా తీసుకొని, దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా, రాజకీయంగా నిర్వీర్యం చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో బీజేపీకి బలం లేనందున ఇక్కడి రాష్ట్రాలకు కేంద్రంలో న్యాయమైన వాటా ఇవ్వకూడదన్నదే ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే పన్నుల వాటాల్లో జనాభా తక్కువైన కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని చెప్పారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో రూపాయి పంపిస్తే రాష్ట్రానికి 42 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయని చెప్పారు. జనాభా, పేదరికం ఎక్కువగా ఉన్న కారణంగా బిహార్‌కు రూపాయికి 7.6 రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు రూపాయికి 3 రూపాయలు ఇస్తున్నారని ప్రస్తావించారు. భాష అనేది ఇష్టంతో నేర్చుకునేదని, బలవంతంగా ఏదైనా భాషను రుద్దాలని ప్రయత్నిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. తెలంగాణలో నిర్బంధంగా తెలుగు భాషను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. జీవోలను కూడా తెలుగులో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు ప్రజలందరి మీద ఉందని చెప్పారు. ఈ ప్రాచీన భాషను కనుమరుగు చేసే ప్రయత్నాలను ఏ మాత్రం ఒప్పుకోబోమని స్పష్టం చేశారు. యూపీఎస్సీ పరీక్షలను తెలుగులో కూడా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ భాషలకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. వివిధ భాషలు, సంస్కృతుల సమ్మేళనమే భారత దేశమని, ఒక భాషను ఇతరులపై రుద్ది, రాజకీయ ప్రయోజనాలు పొందాలని ఎవరైనా చూస్తే ప్రజలు తిప్పికొడతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే వరంగల్ ఔటర్ రింగు రోడ్డు, విమానాశ్రయం ముందుకు కదిలాయని రేవంత్ చెప్పారు. కేసీఆర్ తన పదేళ్ల కాలంలో ఎప్పుడూ ఈ పని చేయలేదన్నారు. ఇలాంటి వాటి కోసమే పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నామని చెప్పారు.

# బీజేపీ దళిత వ్యతిరేకి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తంచేశారు. దళితుల హక్కులు, ప్రయోజనాలను కాపాడే బాధ్యత కలిగిన కమిషన్‌లో ఖాళీలను భర్తీ చేయకపోవడం ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండు కీలక పోస్టులు ఏడాది కాలంగా ఖాళీగా ఉంటున్నప్పటికీ పట్టించుకోవడం లేదంటే అధికార బీజేపీ దళిత వ్యతిరేక వైఖరిని అర్థం చేసుకోవచ్చని అన్నారు. దళితుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ మేరకు రాహుల్ శుక్రవారం ‘ఎక్స్’లో పోస్టుచేశారు. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ రాజ్యాంగబద్ధమైన సంస్థ అని గుర్తుచేశారు. కమిషన్‌ను ఉద్దేశపూర్వకంగా బలహీనపర్చడం రాజ్యాంగంపై, దళితుల సామాజిక హక్కులపై ప్రత్యక్షంగా దాడి చేయడమే అవుతుందని తేల్చిచెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇకనైనా మేల్కొనాలని, కమిషన్‌లో ఖాళీలను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ అచేతనంగా మిగిలిపోతే దళితులు సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు. వారి ఫిర్యాదులపై ఎవరు స్పందించారని ప్రశ్నించారు.

# ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అండ

హైదరాబాద్, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగరంలోని తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) భవన్‌లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.

# అవి మృతదేహాలు కావొచ్చు, కాకపోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నించారు. ఈ క్రమంలో బురదలో ఐదు చోట్ల 13.500 కిలోమీటర్ల నుంచి 80-100 మీటర్ల పరిధిలో 6 అడుగుల లోతులో కొన్ని మెత్తని భాగాలను ఎన్‌జీఆర్ఐ బృందాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతాలను మార్కింగ్ చేసి, సింగరేణి మైనర్స్‌తో తవ్విస్తున్నారు. ఆ ప్రదేశాల్లో నాలుగు మీటర్ల మేర మట్టి, బురద ఉందని, డీవాటరింగ్ చేస్తున్నా నీటి ఊట వస్తూనే ఉందని సమాచారం. ఆ ఐదు ప్రాంతాల్లో తవ్వుతున్న బృందాలకు దుర్వాసన కూడా వచ్చినట్లు సమాచారం. అవి మృతదేహాలు కావొచ్చు, కాకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విషయం మీడియాలో వైరల్‌గా మారడంతో నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అది ఫేక్ న్యూస్ అని చెప్పారు. జీపీఆర్ ఆధారంగా ఎన్‌జీఆర్ఐ అధికారులు కొంత సమాచారం ఇచ్చారని, దాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. మీడియాలో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాలు వాస్తవం కాదని పేర్కొన్నారు. సహాయక చర్యల్లో భాగంగా ప్రస్తుతం బురద తొలగింపు, టీబీఎం కటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని, కార్మికుల గుర్తింపును మొదటి ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తున్నామని, ఎలాంటి ప్రగతి ఉన్నా మీడియాకు తెలియజేస్తామని చెప్పారు. అప్పటివరకు ఫేక్ న్యూస్ ప్రచారం చేయకుండా, సహకరించాలని సూచించారు. జీపీఆర్ పరికరం విడుదల చేసే విద్యుదయస్కాంత రేడియో తరంగాలు బురద మట్టిలోకి ప్రవేశించి, అక్కడున్న వస్తువులు, భాగాలను గుర్తిస్తాయి. వాటి ఆధారంగా నమూనా చిత్రాలు అందుతాయి. మనిషి ఆకారాన్ని పోల్చిన చిత్రం వస్తే ఆ ప్రాంతంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీస్తారు. కాగా, సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలపై శుక్రవారం సింగరేణి సీఎండీ బలరాం విలేకరులతో మాట్లాడారు. సొరంగంలో చిక్కుకున్న వారి జాడను ఇంకా గుర్తించలేదని తెలిపారు. 13.9 కి.మీ. దూరంలో టీబీఎం ముందు భాగం ఉందని, మిషన్ కటింగ్, బురద తొలగింపు ప్రక్రియ జరుగుతోందని, మరో రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని చెప్పారు.

# పక్కన తిరిగేవారిని కాదు.. పనిచేసేవారిని సిఫారసు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా పార్టీ కోసం కష్టపడే వారిని ఎంపిక చేయాలని శాసనసభ్యులకు సూచించారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాలులో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశం రెండు గంటలపాటు జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆలయ కమిటీ చైర్మన్లు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల (ఏఎంసీలు) పదవులను మార్చిలోగానే భర్తీ చేస్తామన్నారు. సమర్థులకే సహకార అధ్యక్ష పదవులు ఇస్తామని తెలిపారు. నామినేటెడ్ పదవుల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు నామినేటెడ్ పదవుల కోసం తమ ప్రతిపాదనలను వెంటనే పోర్టల్‌లో పెట్టాలని సూచించారు. మీరు ఇవ్వాల్సిన డేటా ఇవ్వకుండా పదవులు భర్తీ చేయాలంటే ఎలా కుదురుతుందని వారిని ప్రశ్నించారు. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి(కేఎస్ఎస్) బాధ్యత చేపట్టాల్సిందేనని స్పష్టం చేశారు. వారికే పదవుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. కేఎస్ఎస్‌ల నియామకం మార్చి 30 నాటికి పూర్తికావాలని, మార్చి 31 నుంచి ఏప్రిల్ నెలాఖరుకల్లా క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే..

**కార్యకర్తలకు రుణపడి ఉంటా**

పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటా. జగన్ జమానాలో ఐదేళ్లు ఎన్ని హింసలు పెట్టినా, ప్రాణాలు తీసినా పార్టీతోనే ఉన్నారు. కేడర్‌ను కాపాడుకోవడం మన బాధ్యత. నియోజకవర్గ స్థాయి మొదలు గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించండి. వారిని కలుపుకొని వెళ్తే నాయకులకు తిరుగుండదు. ఇన్‌చార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు సమన్వయంతో పనిచేయాలి. ఇన్‌చార్జి మంత్రి నేతృత్వంలో తరచూ ఆ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు సమావేశమవుతుండాలి. విందు భేటీలు పెట్టుకోండి. మళ్లీ మనమే అధికారంలోకి రావాలనే స్పృహతో పనిచేయాలి. దానికి నిత్యం ప్రజల్లో ఉండడమే మార్గం. కేంద్ర మంత్రులు నెలకు 2-3 సార్లు జిల్లాలకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించాలి. ప్రతి 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించి, అందులో ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు.. అందరూ భాగస్వాములు కావాలి. చెత్త తీయడం, వీధులు శుభ్రపరచడం వంటి వాటిపైనే కాకుండా ప్రజల్లో మమేకమై సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలూ నిర్వహించాలి.

**బడ్జెట్‌పై చర్చ జరగాలి..**

కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్డీయే ప్రభుత్వం వినూత్న రీతిలో కేంద్ర మంత్రులతో సమావేశాలు నిర్వహించింది. అదే తరహాలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రజల్లో చర్చకు పెట్టాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు దీనిపై చొరవ తీసుకోవాలి. బడ్జెట్‌పైన, ప్రభుత్వంపైన ప్రజల ఫీడ్ బ్యాక్ తీసుకోండి. అన్న క్యాంటీన్‌కు వెళ్లి అక్కడ ఉన్నవారితో కలిసి భోజనం చేసి ఫీడ్ బ్యాక్ అడగండి. బడ్జెట్ రూపకల్పనపై ఎంతో కసరత్తు చేశాం. సూపర్-6 హామీల అమలుకు ప్రాధాన్యం ఇచ్చాం. అన్నదాత, తల్లికి వందనం పథకాలకు నిధులు కేటాయించాం. మే నుంచి వాటిని అమలు చేస్తాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కూడా అమలు చేస్తాం. గృహనిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీలకే అదనంగా నిధులిస్తోంది. ఇకపై బీసీలకూ రూ.50వేలు అదనంగా ఇస్తాం. 2029నాటికి ప్రతి కుటుంబానికి ఇల్లు, నీరు, విద్యుత్, పీఎం సూర్యఘర్ ద్వారా సౌర విద్యుత్, గ్యాస్ సరఫరా, మరుగుదొడ్డి, ఇంటర్నెట్ అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం 161 సేవలు ఇస్తున్నాం. వీటిని త్వరలోనే 500కు పెంచుతాం. దీనిపై ఎమ్మెల్యేలు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూసేందుకు ఓ యాప్ కూడా తీసుకొస్తున్నాం. ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే వారి నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో ప్రణాళికాపత్రం తయారు చేసుకోవాలి. త్వరలో ఎమ్మెల్యేలతో ముఖాముఖి నిర్వహిస్తాం. అసెంబ్లీలో ఏ ఎమ్మెల్యే ఎంతసేపు ఉన్నారో కూడా త్వరలో స్క్రీన్‌పై చూ పిస్తాం. ప్రతి సభ్యుడూ సభ జరిగే సమయం లో అసెంబ్లీలో ఉండాల్సిందే.

# పోసానికి 14 రోజుల రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

లేని సెక్షన్లతో పాటు అనవసర సెక్షన్లు పెట్టారని వాదించారు. ప్రభుత్వ న్యాయవాదులు కూడా ఈ కేసుకు సంబంధించి తమ వాదనలు వినిపించారు. దాదాపు 9.30 గంటలకు ప్రారంభమైన వాదనలు తెల్లవారుజాము వరకు కొనసాగాయి. ఈ పరిణామాలపై కోర్టు బయట పోసాని అభిమానులతోపాటు వైఎస్సార్‌సీపీ నేతల్లోనూ ఉత్కంఠ నెలకొంది. ఇరుపక్షాల వాదనలు ఆలకించిన మెజిస్ట్రేట్ సాయితేజ్.. తెల్లవారుజామున పోసానికి 14 రోజుల రిమాండును విధించారు. అనంతరం పోసానిని రైల్వేకోడూరు సీఐ పి.వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ పి.మహేష్‌నాయుడులు తమ సిబ్బందితో ఉదయం 7.52 గంటలకు నేరుగా రాజంపేట సబ్ జైలు వద్దకు తీసుకొచ్చారు. జైలులో ఆయనకు 2261 నంబరు కేటాయించారు. ఇదే సమయంలో జిల్లా జైళ్ల శాఖ ఉప అధికారి హుస్సేన్‌రెడ్డి ఈ జైల్‌ను సందర్శించారు.

**న్యాయ పోరాటం చేస్తాం : పొన్నవోలు**

పోసానికి రిమాండు విధించిన అనంతరం కోర్టు నుంచి బయటికి వచ్చిన పొన్నవోలు మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని చెప్పారు. అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట మాజీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర నేత జల్లా సుదర్శన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు. పోసాని కృష్ణ మురళీకు బెయిల్ కోసం రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాది నాజ్జాల మధు పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో సోమవారం వాదనలు వినిపించనున్నారు. రైల్వేకోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్‌లు పోసాని విచారణ నిమిత్తం కస్టడీ కోసం కోర్టులో పిటిషన్ వేశారు. ఇదిలా ఉండగా పోసాని కృష్ణ మురళి ఆరోగ్యం క్షీణించిందని ఆయన స్నేహితులు లింగంగుట్ల సల్మాన్‌రాజ్, షేక్ నాగూర్ బాషా ఆందోళన వ్యక్తం చేశారు. రాజంపేట సబ్ జైల్‌లో శుక్రవారం ములాఖత్ సమయంలో వారు పోసానిని కలిశారు. అనంతరం సబ్ జైల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ గంటల కొద్దీ ప్రయాణం చేయటం వల్ల పోసాని అనారోగ్యానికి గురైనట్లు తెలిపారు. రెండు రోజులుగా విశ్రాంతి లేకపోవడంతో ఆరోగ్యం మరింత క్షీణించిందన్నారు. పోసాని కడుపు నొప్పి, విరేచనాలతో బాధ పడుతున్నారని తెలిపారు. తాము టాబ్లెట్లు ఇవ్వబోగా.. తమ డాక్టర్ ఉన్నారని జైలర్ అభ్యంతరం తెలిపారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోసానిపై అక్రమంగా 15కు పైగా కేసులు బనాయించారని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాటూరు భరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8





# ఎంబిబీయస్ పూర్తిచేసి డాక్టరేట్ పొందిన శ్రీలేఖ

### శ్రీలేఖ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ చెల్లెలు

### ప్రకాశం జిల్లా బిటిఏ నాయకుల కుమార్తె

### శ్రీలేఖకు వెల్లువెత్తిన అభినందనలు

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** కనిగిరి వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చెల్లెలు ప్రకాశం జిల్లా బిటిఏ అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు కుమార్తె శు క్రవారం విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కాలేజ్ మెడిసిన్ పూర్తిచేసి హనర్ బుల్ చీఫ్ గెస్ట్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వి రమణ చేతుల మీదుగా డాక్టరేట్ పొందారు. ఈమె ఎంబిబియస్ డాక్టర్ అయిన సందర్భంగా పలువురు విద్యవేత్తలు, రాజకీయనాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




# ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 2 న ఉచిత వైద్య శిబిరం



**యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి :** యర్రగొండపాలెం మండలం లోని వెంకటాద్రిపాలెం గ్రామం అంకమ్మగూడెంలో ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో కర్నూలు శాంతిరాం ఐ హాస్పిటల్ వారిచే ఆదివారం అనగా మార్చి 2 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గిరిజనుల కోసం మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ విలేకరుల సమావేశంలో తెలిపారు . ఈ శిబిరంలో కంటి పరీక్షలు కంటిలో శుక్లాలు తొలగించి ఆపరేషన్ చేయుట గుండె సంబంధించిన సమస్యలను పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కి అర్హులు అయిన వారిని కర్నూల్ శాంతిరాం ఐ హాస్పిటల్ కు అదే రోజు తీసుకొని వెళ్లి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయబడునని గిరిజనుల కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని కర్నూలు శాంతిరాం ఐ హాస్పిటల్ వారిని ఈ ప్రాంతానికి పిలిపిస్తున్నామన్నారు. కంటి పరీక్షలు గుండె పరీక్షలు చేయించుకునేవారు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు తీసుకురావాలని ఈ అవకాశాన్ని అందరూసద్వి నియోగపరుచుకోవాలని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కోరారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం






ఎర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి : కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్ సి.వి రామన్ ఎఫెక్ట్ నిరూపణ సందర్భంగా ఈ జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కృష్ణవేణి పాఠశాలలోని ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను తయారుచేసి వాటిని ప్రదర్శించారు. ఈ సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ బహుమతులను అందజేశారు. మానవుని జీవితంలో సైన్స్ అన్నది ప్రత్యేకతను సంతరించుకున్నది, ప్రతి మనిషి జీవితం సైన్స్ తో నిండి ఉన్నది అని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ అన్నారు. మొదటగా సర్ సి.వి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అనంతరం సైన్స్ నమూనాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వెంకట్, రమణ సింగ్, అంజలి,అనూష కిరణ్ బాబు స్కూల్ ఇన్చార్జ్ రెహమాన్ పాల్గొన్నారు. సైన్స్ నమూనాల ప్రదర్శన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టైలర్స్ కృషి మరువలేనిది, వారికి తోడ్పాటు అందిస్తాం

## టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి 1 లక్ష విరాళం: ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం అస్త్రం ప్రతినిధి :** పట్టణంలోని టైలర్స్ భవన్ వద్ద టైలర్స్ అసోసియేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "టైలర్స్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి మనిషి అందంగా కనిపించడంలో టైలర్ పాత్ర ప్రముఖమైనదని, ప్రతి టైలర్ ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టైలర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సీఎం చంద్రబాబు కి టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కోరతానని టైలర్స్ కి హామీ ఇచ్చారు, ఎరిక్షన్ బాబు సొంత నిధులతో 1 లక్ష రూపాయల విరాళాన్ని టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి అందిస్తానని తెలిపారు. టైలర్స్ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ఎరిక్షన్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున , జిల్లా, పట్టణ టైలర్స్ నాయకులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తప్పుచేసాను క్షేమించి వదిలేయండి

### పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాద్

### కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విచారణకు హాజరైన ప్రజా ప్రతినిధులు

### విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపుతానన్న డి.యల్.పి .ఓ కె నరసింగరావు



మారేడుమిల్లి, అస్త్రం ప్రతినిధి : వివాదాస్పద పంచాయతీ కార్యదర్శి వనిమిశెట్టి కృష్ణ ప్రసాదుపై వచ్చిన ఫిర్యాదులపై జిల్లా పంచాయతీ అధికారి బి లోవరాజు ఆదేశాలు మేరకు రంపచోడవరం డివిజనల్ పంచాయతీ అధికారి కె నరసింగరావు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. విచారణ సందర్భమగా జి.యం వలస సర్పంచ్ కారం లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రసన్న విశ్వనాథ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన జి.యం వలస పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాదుపై ఏకరువు పెట్టారు. మారేడుమిల్లి మండలం, జి యం వలస గ్రామ పంచాయతీ కార్యదర్శిగా భాధ్యతలు తీసుకున్న నాటినుంచి పంచాయతీ కార్యదరి కృష్ణ ప్రసాద్ ప్రవర్తన వివాదాస్పదంగా మారిందని దీనివలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మండల టీడీపీ అధ్యక్షులు శేషుకుమార్ విచారణ అధికారికి ఫిర్యాదు చేసారు. కార్యదర్శి గ్రామంలో అందుబాటులో ఉండకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ తమని అవమానిస్తున్నారని, అలాగే వివిధ కారణాలతో గ్రామ సచివాలయానికి వస్తున్న గిరిజనులను చులకన చేస్తూ కించపర్చే విధంగా మాట్లాడుతున్నారని సర్పంచ్ కారం లక్ష్మి విచారణ అధికారికి చెప్పారు. ఉన్నత అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి సహకరించని కార్యదర్శి కృష్ణ ప్రసాదును తక్షణమే బదిలీ చెయ్యాలని విచారణ అధికారిని కోరారు. ఉన్నత అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు జరపడం లేదని, చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాన్ని మెరుగుపరచడంలో విఫలం అయ్యారని, కార్యదర్శి నిర్లక్ష్యం వలన మండల ప్రగతి కుంటుపడుతుందని, ఫలితంగా సమీక్ష సమావేశాలలో ఉన్నత అధికారులకు సమాధానం చెప్పవలసి వస్తుందని అధికారులు వాపోయారు. అలాగే ప్రభుత్వ సర్వేలు, స్టాట్యూటరీ గ్రామ సభలు కూడా సక్రమంగా నిర్వహించకపోవడం లేదని విచారణ అధికారికి ఫిర్యాదు చేసారు. సందర్భంగా ఎస్.డబ్ల్యూ.పి.సి నిర్వహణ ఎలాగుందని విచారణ అధికారి కార్యదర్శి కృష్ణ ప్రసాదును ప్రశ్నించగా సమాధానం చెప్పలేక నీళ్లు నమలడంతో డి.యల్.పి.ఓ కార్యదర్శి తీరుపై అసహనం వ్యక్తం చేసారు. సందర్భంగా కార్యదర్శి కృష్ణ ప్రసాద్ తాను తప్పు చేసానని తన పద్ధతి మార్చుకుంటానని క్షమించి వదిలేయమని డి.ఎల్.పి.ఓను కోరగా విచారణ నివేదిక జిల్లా పంచాయతీ అధికారికి సమర్పిస్తానని డి.ఎల్.పి.ఓ నరసింగరావు అన్నారు.

# శ్రీ భారతి హైస్కూల్ లోసర్ చంద్రశేఖర్ వెంకట రామన్ జయంతి

**సిద్ధవటం అస్త్రం ప్రతినిధి :** సిద్ధవటం మండలం లో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ ఎస్ లక్ష్మీ ప్రసూన విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ఆవిష్కరించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టుల వివరాలను తెలుసుకొని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ చంద్రశేఖర్ వెంకట్రామన్ భారతీయ భౌతిక శాస్త్రవేత్త అని, ఆయన 1930లో రామన్ ప్రభావం అనే కనిపెట్టుకు గాను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నారని,ఇది ఒక భారతీయుడు స్వదేశంలో చేసిన పరిశోధనకు నోబెల్ బహుమతి రావడం మొదటిసారని,వీరు ప్రధానంగా కాంతి వికిరణం పై పరిశోధనలు చేశారని విద్యార్థులకు తెలియజేశారు. ఫిబ్రవరి 28 నాటి ఆయన గొప్ప ఆవిష్కరణను గుర్తించి, జాతీయ విజ్ఞాన దినోత్సవంగా భారతదేశంలో మనం జరుపుకుంటున్నామని తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కర నిర్మల దేవి మాట్లాడుతూ సర్ సివి రామన్ 1930 లో నోబెల్ బహుమతి (భౌతిక శాస్త్రం) 1954 లో భారతరత్న 1957 లో లెనిన్ శాంతి బహుమతి వంటి అవార్డులు వరించాయని విద్యార్థులకు తెలియజేశారు. వారు భారత శాస్త్ర ప్రపంచానికి ఎనలేని కీర్తి తెచ్చిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్టను చూసి మురిసిపోయారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ముక్కర వెంకటసుబ్బారెడ్డి ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
4
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
శుక్రవారం 28-2-2025


# బోయినిపల్లి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు మార్చి 10 వరకు పెంపు - ప్రిన్సిపాల్ రఘునాథ్






**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 28):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరంనకు ఆరవ తరగతిలో గల 100 సీట్లకు మరియు 7, 8,9,10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశమునకు,మార్చి 10 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రువ రఘునాథ్, తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 తేదీన, 6 వ తరగతి వారికి ఉదయం 10:00 గంటల నుండి 12:00గంటల వరకు మరియు 7,8, 9 ,10 వ తరగతుల వారికి అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

**మోడల్ స్కూల్ ప్రత్యేకతలు. ...**

ఇంటిరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్ , కె-యాన్ ల సహాయంతో విద్యాబోధన, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,మాథ్స్ ల్యాబ్,అటల్ ల్యాబ్, గ్రంధాలయం, విశాలమైన క్రీడా స్థలం. ఉచిత నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మరియు యూనిఫామ్స్. పూర్తి ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన, ఉత్తమ ఫలితాలు, ఆటపాటలతో పాటు సాంస్కృతి అంశాలతో పాటు వివిధ పోటీ పరీక్షలలో విద్యార్థులను తీర్చిదిద్దుట. వృత్తి విద్యాకోర్సులైన బ్యూటీ అండ్ వెల్నెస్, ఐటీ,ఐటీ ఇ ఎస్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కోర్సులు పూర్తి అయినా వారికి ఉపాధి కల్పన, ఆర్టీసీ బస్సు సౌకర్యం కలదు. కావున ఆసక్తి కలవారు http://telanganams.cgg.gov.in% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు ఫీజు ఓపెన్ కేటగిరి వారికి 200 రూపాయలు, బీసీ ,ఎస్ సి ,ఎస్ టి , పీహెచ్ & ఈడబ్ల్యూఏస్ వారు 125 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు.




## నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేది,ఎప్పుడు

### మండల సిపిఎం పార్టీ డిమాండ్

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,28):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం నుంచి,మర్ల పేట కు, మరియు విలాసాగరుకు వెళ్లే రహదారి మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది, అలాగే మండల కేంద్రం నుంచి విలాసాగర్ వరకు రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయిన సందర్భంలో నూతన డాంబర్ రోడ్డు నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. అన్నీ ఉండి అల్లుడి నోట్లో శని మాదిరిగా ఈ బోయినిపల్లి మండలంలో రోడ్ల పరిస్థితి చూసుకుంటే మరి పాలకుల నిర్లక్ష్యం, అవినీతిమయమో తెలియదు గాని ఇలాంటి నిర్లక్ష్యాల వల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని. ఇప్పటికైనా చొప్పదండి ఎమ్మెల్యే బోయినిపల్లి మండలం లో ఉన్న రోడ్లమీద దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం, మరియు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉంది మరికొద్ది రోజుల్లో వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంలో ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్,ప్రజల పక్షాన పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

## సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం.!

### హెచ్ఎం జీవన్ రెడ్డి.!





అస్త్రం ప్రతినిధి:శంకరపట్నం : జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం రోజున మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖన, పోటీలను నిర్వహించడం జరిగినది. అనంతరం విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను కూడా అందించినారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ, మన దేశ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి రామన్” రామన్ ఎఫెక్ట్ “కనుగొన్న సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని, విద్యార్థి విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ఉండాలని, సమాజ అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం అని కూడా అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,చంద్రమౌళి, అర్చన,వెంకటేశ్వర్లు, దేవకి దేవి,వసంత, మైపాల్ రెడ్డి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి అసంఘటిక కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గా వేణుమాధవ్ నియామకం



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28:** తెలంగాణ బిసి అసంఘటిక కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన అనుమాండ్ల వేణుమాధవ్ ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిక్కుడు బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ వివిధ ప్రైవేట్ కంపెనీల్లో, వ్యాపార సముదాయాల్లో పని చేసే కార్మికులకు కావలసిన మౌలిక వసతులు అందేలా కృషి చేయాలనీ సూచించారు. తన నియకమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వేణుమాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.


తెలంగాణ బి.సి. అసంఘటిక కార్మిక సంఘం
TELANGANA BC UNORGANIZED WORKERS ASSOCIATION

Date:- 28-02-2025

APPOINTMENT ORDER

Telangana BC UNORGANIZED WORERS ASSOCIATIon has appointed Anumandla venumadhav as a ~~president~~ Secretary of Karimnagar Dist UNORGANIZED workers Association with Immediate effect

Balaiah
State president




## అంతా నాఇష్టం... విధులకు రాను...

### గ్రామ సమస్యలు భేఖార్

### చుట్టపు చూపుగా వస్తా... జీతం తీసుకుంటా

మఠంపల్లి, ఫిబ్రవరి 28, అస్త్రం న్యూస్ : అంతా ఇష్టం నన్ను ఎవరు ఏమి చేయలేరు విధులకు హాజరుకాను జీతం తీసుకుంటా అంటూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కృష్ణాతండా పంచాయతీ కార్యదర్శి వింత పోకడ ఇదేమని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేపిస్తానని హెచ్చరించిన దాఖలాలు కూడా ఉన్నాయాని పలువురు పేర్కొంటున్నారు. గ్రామంలో పారిశుధ్య లోపం తోపాటు ఆర్థిక వనరులు కూడా చాలా వరకు గల్లంతు అయ్యాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత కొన్ని రోజులక్రితం తండాలో నాలుగు వీధికుక్కలు కరవగా పంచాయతీ కార్యదర్శి పట్టించుకు పోగా గాయస్థులపట్ల దురుసుగా మాట్లాడినట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. పింఛన్లు మంజూరి కోసం వచ్చిన వృద్ధులను, వితంతువులను కాలితో తన్నడం జరిగిందని తండాకు చెందిన భూక్యా నాగు అను వ్యక్తి భోరున విలపించిన తీరు పలువురుని కంటతడి పెట్టించింది. తండాలో తాగునీరు, పారిశుధ్య పనులలో అశ్రద్ధ చూపిస్తూ ప్రశ్నించిన వారిని తన అనుచరులతో భౌతిక దాడులు చేపిస్తున్నారానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కావున ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.వివరణ:ఈవిషయం పై ఎం పి డి ఓ ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి తో వివరణ తెలుసు కుంటామని చెప్పి ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు దీనిలో మతలబు ఎవరికీ ఎరుక పాఠాకులకే ఎరుక




## రుక్మాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28:** చొప్పదండి మండలంలోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పాఠశాలలో సైన్స్ కు సంబంధించిన ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మరియు సైన్స్ పరికరముల ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. సైన్స్ కు సంబంధించిన క్విజ్ పోటీ నిర్వహించారు. అనంతరం సివి రామన్ భారతీయ శాస్త్రవేత్త అని ఆయన ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. 1930 సంవత్సరంలో సివి రామన్ నోబెల్ బహుమతి పొందారని 1954 సంవత్సరంలో భారతరత్న బిరుదు పొందారని తెలియజేశారు. సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ తర్వాత ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 నుండి జాతీయ సైన్స్ డే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీవాణి, శారద, సముద్రాల అంజయ్య, సురేందర్, మల్లికార్జున్, ఉమాదేవి, సీఆర్పీలు సురేందర్, రమేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## గీతా విద్యాలయం పాఠశాలలో అలరించిన ఫుడ్ ఫెస్టివల్

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28 :** చొప్పదండిలోని గీతా విద్యాలయంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ వంటకాలను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించడం జరిగింది. వారు ఏ విధంగా వంట చేశారో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో అనేక నైపుణ్యాలు వెలికితీయడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లింగారావు, హెడ్మాస్టర్ కనకయ్య, లతీఫ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఏనుగుల దాడులో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన సిఐటీయు నేతలు



**రైల్వే కోడూరు అస్త్రం ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం, ఉర్లగడ్డ పోడు, కన్నెగుంట గిరిజన కాలనీలో, శివరాత్రి ముందు రోజు, శివరాత్రికి తలకోనకు, కాలినడకన బయలుదేరి, ఏనుగుల గుంపు దాడిలో, మృతి చెందిన, బాధిత కుటుంబాలను గురువారం సాయంత్రం, సిఐటీయు జిల్లా అధ్యక్షులు, సిహెచ్.చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, బొజ్జ శివయ్య, గిరిజన సంఘ నాయకులు, వెంకటరమణ, చలపతి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుటుంబ పెద్దలను కోల్పోయి, దుఃఖ సాగరంలో ఉన్నారని తెలిపారు. ముగ్గురు ఏనుగుల దాడులు మృతి చెందారని, వారిలోగిరిజన కుటుంబాలైన,తిరుపతి చంగల్ రాయుడు, తుపాకుల మణెమ్మ, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి దాతలు ఇచ్చిన సహాయం, ఒక్కొక్కరికి 30వేలు మాత్రమేనని, అందినదని, ప్రభుత్వం, 10 లక్షల ప్రకటిస్తే, ఐదు లక్షల చెక్కు మాత్రమే, ఫారెస్ట్ అధికారులు ద్వారా అందిందన్నారు, వారికి కనీసం 20 లక్షలు అన్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది, ఇక్కడ గ్రామ ప్రజలు, శివరాత్రి ఉత్సవాలకు, తలకోనకు పోవడం అనవాయితన్నారు, కానీ అక్కడ పోయిన వారిని, మృతుల కుటుంబాలను, ఏరా సంతనం స్మగ్లర్లుగా చిత్రీకరించారని, ఏ ఆధారాలతో వారిని అన్నారో చెప్పాలన్నారు. వారి చేతిలో ఆయుధాలు ఉన్నాయా, ఏమైనా ఎర్ర చందనం మొద్దులు కొట్టినట్లు ఆధారాలు ఉన్నాయా ఏమైనా కేసులు ఉన్నాయా, అని ప్రశ్నించారు. చనిపోయిన వారిలో ఎవరికీ కేసులు లేవన్నారు. ఫారెస్ట్ అధికారులు, వైపల్యం వలన, ఈ ఘటన జరిగిందని, వారు తప్పించుకునే దానికి, ఇటువంటి సమాచారం, ప్రభుత్వానికి అందించారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 30 కుటుంబాలు కాలిబాటలో పాల్గొన్నాయని, ఎలా అనుమతించారు, ఫారెస్ట్ అధికారులు, వాచ్ అండ్ గార్డెన్లో, నిద్రపోతున్నారా,ఫారెస్ట్ అధికారులు, భద్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని, ప్రశ్నించారు. బాధ్యులపై చర్య తీసుకోవాలన్నారు. గత 10 సంవత్సరాల క్రితం, అడవికి నిప్పు పెట్టడం వల్ల, కొందరు చనిపోయారని, ఇటువంటి సంఘటన, రెండోసారీ జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో, ఇటువంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

సామాన్యుడి ఆయుధం
5
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
తెలంగాణ
శుక్రవారం 28-2-2025





# విధి నిర్వహణలో పదవి విరమణ తప్పనిసరి

## కుటుంబానికి పూర్తి సమయం కేటాయించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఉద్యోగ విరమణ పొందిన హౌసింగ్ పీ.డీ. బీ.చిన్నయ్య, డీ సెక్షన్ సూపర్ఇండెంట్ జావీద్ అహ్మద్ కు ఘనంగా సన్మానం అస్త్రం ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల : ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమ పూర్తి సమయాన్ని కుటుంబానికి కేటాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి హౌసింగ్ పీడీ బీ చిన్నయ్య, డీ సెక్షన్ సూపర్ఇండెంట్ జావీద్ అహ్మద్ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వారిద్దరికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, వారు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం అధికారులు మాట్లాడారు. బొమ్మెన చిన్నయ్య వర్క్ ఇన్స్పెక్టర్ గా 1984లో విధుల్లో చేరారని, విధి నిర్వహణలో భాగంగా ప్రమోషన్ పొందుతూ 28.12 2024న పీడీ హౌసింగ్ గా రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చారని, దాదాపు 40 మూడు నెలలు పాటు సుదీర్ఘంగా తన సేవలు అందించారని పేర్కొన్నారు.జావీద్ అహ్మద్ 1995లో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరారని, 2021 లో తహసిల్దార్ గా పదోన్నతి పొందారని, 01-08-2023లో జిల్లాకు వచ్చారని, 25-07-2024 నుంచి డీ సెక్షన్ సూపర్ఇండెంట్ గా విధులు నిర్వర్తించారని. 29 ఏండ్ల 2 నెలల పాటు తన సేవలు అందించారని కొనియాడారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాభాయ్, రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాం రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం.!

అస్త్రం ప్రతినిధి:శంకరపట్నం : మండలంలోని మోడల్ స్కూల్ లో సైన్స్ విభాగం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో,శుక్రవారం రోజున సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైన్స్ రంగోలి,క్విజ్ పోటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించినారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ, విద్యార్థులకు శాస్త్రవేత్తల పట్ల, వారి జీవిత చరిత్ర పట్ల, సైన్స్ లో నూతన ఆవిష్కరణ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు,వనజ, సతీష్ కుమార్,శివశంకర్,మధుకర్, ప్రభాకర్,మహేందర్, రమణారెడ్డి, సంపత్, కనకలక్ష్మీ,ఎస్.రజిత, జ్యోతి స్వప్న, రాధా, సంధ్య, రజిని, పర్వీన లతోపాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం




చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28: మండలంలోని ఆర్నకొండ గ్రామంలో హనుమాన్-రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం 1/3/25 న ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ కరీంనగర్ వారు దశాబ్ది వేడుకల సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు హనుమాన్-రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో గుండె 2%ఐ%-ఎకో, బీపీ, ఇసిఆర్, షుగర్ పరీక్షలు ఉచితంగా చేయబడును. కావున ఈ హెల్త్ శిబిరాన్ని ఆర్నకొండ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్



చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28: మండలంలోని రాగంపేట అనుబంధ గ్రామం బీరంరాజయ్య పల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి పాముకాటుతో మృతి చెందగా మృతదేహం వద్ద నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సుంకె రవి శంకర్ మాట్లాడుతూ మల్లారెడ్డి పొలం పనులకు వెళ్లి పాముకాటుతో మృతి చెందడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు, తదితరులు ఉన్నారు.

## మనుమయ సంఘం అధ్యక్షులుగా చిలుకునూరి రామస్వామి ఎన్నిక

చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 28: చొప్పదండి పట్టణంలోని మనుమయ సంఘం వారు శుక్రవారం రోజు సంఘం యొక్క అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు స్థానాల కోసం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షులుగా చిలుకునూరి రామస్వామి, ఉపాధ్యక్షులు గా గౌవులకొండ మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# బ్యాలెట్ బాక్సులు ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లవద్ద బారి బందోబస్త్

అస్త్రం ప్రతినిధి:కరీంనగర్ ముకరాంపురం అంబేద్కర్ స్టేడియంలో చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి సీన్లు వేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎన్నికల అది టర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇతర అధికారులు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రాత్రి నుండి బ్యాలెట్ బాక్సులు రావడం మొదలైందని...శుక్రవారం తెల్లవారుజాము వరకు వివిధ జిల్లా ల కు సంబందించిన మొత్తం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూముకు చేర్చామని అన్నారు. ఎన్నికల అధికారుల కృషి, వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకరంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. మార్చ్ 3 నుండి జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. గ్రాడ్యుయేట్, పట్టభద్రుల బ్యాలెట్ బాక్స్ లను వేర్వేరుగా భద్రపరిచడం జరిగిందని అన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా లెక్కింపు ఉంటుందని తెలిపారు. మార్చి 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూము వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు . జిల్లా యంత్రాంగం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద వద్ద ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను తీసుకుందని, ప్రతీ రోజు ఎన్నికల అధికారులు వీటిని పర్యవేక్షస్తారని అన్నారు.



అంబేద్కర్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు . రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులు నివారించేందుకు డ్రైడే ఫ్రైడే

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు




కనిగిరి అస్త్రం ప్రతినిధి: సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్ మధుసూదన్ రావు, కనిగిరి మండలంలోని శంఖవరం సచివాలయం పరిధిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం పర్యవేక్షించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలను నిర్మూలిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులు నుండి రక్షణ పొందుదాం అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న పాత్రలు, తొట్లు ఓవర్ ట్యాంకులపై మూతలు ఉంచాలని, పాత టైర్లు తాగి పడేసిన కొబ్బరి బొండాలు సీసాలు వాడకుండా వదిలేసిన రోళ్ళల్లో నీరు నిలవ లేకుండా చూడాలని, సెప్టిక్ ట్యాంక్ గ్యాస్ పైపులు పై జాలీలు అమర్చాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు అధికారి రామాంజనేయులు, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, సానిటరీ సెక్రెటరీ రమణయ్య, సచివాలయం ఏఎన్ఎం శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ వెంకయ్యకు ఘనంగా సన్మానం

### కమ్మవారి అన్నదాన సత్రం కమిటీ



చంద్రశేఖరపురం, : అస్త్రం న్యూస్ : చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం సమీపములోని శ్రీ నారాయణస్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం లో చంద్రశేఖరపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య)కు శ్రీకృష్ణ దేవరాయల యూనివర్సిటీ న్యాయ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా శ్రీ నారాయణ స్వామి కాకతీయ కమ్మవారి అన్నదాన సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి పాములపాటి మాధవ ప్రసాద్, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, ఉపాధ్యక్షులు చావా లక్ష్మి నారాయణ,చావా తిరుపాలు, పిన్నిక లక్ష్మయ్య, చావా వెంకటసుబ్బయ్య, గుదే నారాయణ, తాళ్ల వెంకటసుబ్బయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, వల్లూరి త్రిపురాంతకం పలువురు కమిటీ సభ్యులు పాల్గొని శ్రీ నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేసి శాలువా తో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనముగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమడసాని బాల కేశవరెడ్డి, చావా సుబ్బయ్య, షేక్ రజ్జాబ్ బాషా, చందలూరి బాల కాశయ్య, కోనంగి వెంకట కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లు విధులు సక్రమంగా నిర్వహించాలి

### పిల్లల మెనూ సక్రమంగా పాటించాలి

చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవకృపావరం తెలిపారు. స్థానిక ఒడియ రాజుల నగర్ లోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల నిర్వహణలో సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు పిల్లలకు అందించే పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలన్నారు ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ కూడా ఆధార్ కార్డు లు తీయించాలన్నారు ఈ కార్యక్రమంలో యాక్టివ్ సూపర్వైజర్ సరళ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com


# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి



### హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్
### వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష
### హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

అస్త్రం ప్రతినిధి :రాజన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జీఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఏ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయునిపై దుర్భాషలాడిన వ్యక్తిపై చర్య తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

**ఒంటిమిట్ట అస్త్రం ప్రతినిధి :** ఒంటిమిట్ట స్థానిక కోదండ రామాలయంలో పాత్రికేయ వృత్తిలో ఫోటోలు తీస్తున్న ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ వెంకటకృష్ణపై దుర్భాషలాడిన కాంట్రాక్టర్ కృష్ణమూర్తి పై చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక ఎస్ఐ శివప్రసాద్ కు మండలంలోని జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులపై దాడులు తగవని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన దుర్భాషలాడిన చర్యలు తీసుకోవాలని కోర్టులు ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో దాడులు దుర్భాసలాడడం తగ్గడం లేదన్నారు ఇటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు

### మహాశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారి ఆదాయం రూ.27,95,012/-



**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ :** మండలంలోని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానమునకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భముగా మొత్తం రూ.27,95,012/- లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ తెలిపారు ఈ సందర్భంగా వార్లు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే రూ.4,02,555/- లు ఆదాయం పెరిగినట్లు తెలిపారు హుండీ ద్వారా ఆదాయం రూ.16,86,692/- టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.2,83,280/-లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.2,42,910/-, అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.2,93,717/- , మహాప్రాకార నిర్మాణమునకు విరాళంల ద్వారా ఆదాయం రూ.1,07,717/- , ఉభయ దాతల విరాళములు రూ.1,80,696/- లు వచ్చినట్లు తెలిపారు మహాశివరాత్రి పండుగను దిగ్విజముగా జరుపుకొనుటకు సహకరించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మరియు గ్రామస్తులకు, పోలీసు వారికి, వివిధ శాఖల డిపార్ట్మెంట్ వారికి, మీడియా వారికి, ఆలయ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీమతి వి. ఉష, కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు

## శంకర్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన ఆకుపాటి

పామూరు : అస్త్రం న్యూస్: పట్టణమునకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు దంతుల శంకర్ అనారోగ్య బారినపడ్డారు. ఈసందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం, పామూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ యం.పి.టి.సి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ రూ,5,116/- లు ఆర్థిక సహాయంను మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు చేతులమీదుగా రూ. 5,116(ఐదు వేల నూట పదహార్లు) డి.శంకర్ కి ఆర్థిక సహాయం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు యస్.డి అమీర్ బాబు,టిడిపి మండల క్లస్టర్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, టిడిపి నాయకులు నీరుకట్టు రసూల్, ఉప్పల రామ్మూర్తి తదితరులు ఉన్నారు.



# ఇంటర్ విద్యార్థిని చితకబాదిన తక్షణమే ట్రినిటీ జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

అస్త్రం ప్రతినిధి:కరీంనగర్ :ఇంటర్ విద్యార్థిని చితకబాదిన కళాశాల సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి డిమాండ్ చేశారు. స్థానిక సాలె నగర్ ట్రినిటీ బాయ్స్ క్యాంపస్ లో తరుణ్ అనే విద్యార్థి సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు అతనికి ఆ కళాశాల పిటి మరియు ప్రిన్సిపాల్ చితకబాదిన సంఘటన డివైఎఫ్ఐ నాయకులకు తెలిసిన అనంతరం డివైఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్ తిరుపతి కళాశాలకు పోయి విద్యార్థిని పరామర్శించి అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ రాంబాబును కలిసి జరిగిన సంఘటన గురించి తెలుసుకొని అనంతరం గేటు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నరేష్ తిరుపతి మాట్లాడుతూ ట్రినిటీ కళాశాల యాజమాన్యం విద్యను వ్యాపారంగా చేస్తూ విద్యార్థులను విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. విద్యార్థులను విద్యాబుద్ధి చెప్పే గురువులే విద్యార్థులను చితక బాదడం సిగ్గుచేటు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థికి క్రమశిక్షణ లేదని శతక భాదమని ప్రిన్సిపాల్ తెలియజేయడం పిల్లలకు ఎలాంటి క్రమశిక్షణ నేర్పిస్తున్నారో ప్రిన్సిపాల్ చెప్పే విధానం బట్టి అర్థమవుతుందని వారు అన్నారు. కళాశాలలో భోజన సౌకర్యం కూడా సరిగా లేదని వారు ఇప్పటివరకు కళాశాలలో ఇంటర్మీడియట్ అధికారులు కలెక్టర్లు ఉన్నత స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తరుణ్ చేయి వీపు పైన బలమైన గాయాలు అయ్యాయని వారు అన్నారు. చితకబాదిన విద్యార్థికి తర్వాత రోజున హాస్పిటల్ చేర్పించి చికిత్స అందించారని ప్రిన్సిపాల్ తెలిపారని వారు అన్నారు. వారు. విద్యార్థులకు విద్యను అందించడంలో పూర్తిగా విఫలమైన కళాశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకొని కళాశాల అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు .కళాశాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల్లో ఫీజులు దోపిడీ



చేస్తున్నారని వారు అడ్మిషన్ పేరుతో బుక్స్ ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం కనీసం విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పకపోవడం చాలా సిగ్గుచేటువని వారు తెలిపారు. కళాశాల చైర్మన్ కళాశాలలను తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల కేవలం డబ్బులు సంపాదించాలనే దృక్పథంతో కళాశాలను నడుపుతున్నారని అన్నారు. వారు ఇప్పటికైనా విద్యార్థిని చితకబాదిన పీడీ సంజీవ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పై శాఖ పరమైన చర్యలు తీసుకొని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ కళాశాల అనుమతిని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భోజనశాలను ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అనుమతులు ఉన్నాయా లేదా తెలుసుకోవాల్సిన బాధ్యత ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులపై ఉందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా కలెక్టర్ తక్షణమే స్పందించి జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ సింహాద్రి అరవింద్ రాజేష్ శివ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుంది





### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ నాయుడు

**ఒంటిమిట్ట అస్త్రం ప్రతినిధి :** సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. మండలంలోని కొత్త మాధవరం గ్రామం కొత్త మాధవరం లోని సాయి విద్యానికేతన్ హై స్కూల్లో కళాశాల కరస్పాండెంట్ అనుపాటి సుబ్బరాయుడు ప్రిన్సిపాల్ శివఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో సైన్స్ పట్ల మక్కువ కలగాలంటే వారిచేతనే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ రకాల ప్రాజెక్టులు వారు చేత చేయించినప్పుడే వారికి చిన్న వయసులోనే సైన్స్ పట్ల మక్కువ సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందని మన దేశ గొప్ప సైంటిస్ట్ అయినటువంటి సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ధ్రువీకరించిన రోజు నే జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత దేశంలో జరుపుకోవడం జరుగుతుంది వారు ప్రపంచంలోనే భారతదేశంలో మొట్టమొదటి మరి ఆసియాలో కూడా మొదటి వ్యక్తి నోబుల్ ప్రైజ్ పొందిన వారని అలాగా వారిని ఆదర్శంగా తీసుకొని నిత్యం ప్రయోగం చేస్తూ ఉంటే కొత్త కొత్త విషయాలను పైన మనకు అవగాహన కలుగుతుందని తద్వారా సమాజానికి అది ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్, రాజు బిజెపి ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరు గంగారెడ్డి, బిజెపి నాయకులు గురూజీ వర్మ, పేరూరు కొండయ్య, టిడిపి నాయకులు మదనమోహన్ రెడ్డి ,నాగార్జున, రోశయ్య, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

7
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 1 -3-2025

# కేజీహెచ్ ప్రసూతి వార్డును సందర్శించిన ఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం

విశాఖపట్నం: అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: కెజిహెచ్ ప్రసూతి విభాగంలో ఇద్దరు పిల్లల తారుమారుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు తక్షణ నివేదికనుఅందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.శుక్రవారం కింగ్ జార్జి ఆసుపత్రి లోని ప్రసూతి వార్డును సందర్శించి సంభందిత ఆడ,మగ పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు,అలాగే ఇద్దరు తల్లులు,వారి కుటుంబ సభ్యులతో వేర్వేరుగా మాట్లాడారు,అనుమానాలు ఏమైనా వ్యక్తపరుస్తున్నారా,తమ కమిషన్ కు ఫిర్యాదులను ఏమైనా అందిస్తారా అని అడిగారు,అనంతరం సీతారాం మాట్లాడుతూ ఆసుపత్రిలో పిల్లలు తారుమారు జరిగిందన్న వార్త పత్రికల్లో,సోషల్ మీడియాలో వస్తుండడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు,దీంట్లో వైద్యాధికారులు నిర్లక్ష్యం ఏమైనా ఉందా,నర్సింగ్ సిబ్బంది,ఆయాలు ఇతర సిబ్బంది ప్రత్యక్ష,పరోక్ష పాత్రలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో ఆసుపత్రి పర్యవేక్షణా అధికారులు,పరిపాలనా అధికారులు దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని ఆదేశించినట్టు చెప్పారు,నివేదిక ఆధారంగా సంభందిత వైద్యా ధికారులు,సిబ్బంది పాత్ర గనుక ఉందని తేలితే ఇటువంటివి భవిష్యత్ లో పునరావృతం కాకుండా వివిధ క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్,రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల



పరిరక్షణ కమిషన్ వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.ప్రసూతి వార్డును సందర్శించిన వారిలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ.డాక్టర్ మెహర్ కుమార్,ప్రసూతి వార్డు వైద్యులు ప్రొఫెసర్ ఐ.వాణి,అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.శ్యామల,గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ సి.హెచ్.పద్మ,బి.సురేష్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజాపతి జన్మదిన వేడుకలు

**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** ముంచింగిపుట్టు మండల కేంద్రంలో అరుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ జన్మదినం శుభ సందర్భంగా ముంచింగిపుట్టు మండల వైఎస్సార్ కాంగ్రెస్ కోరం అధ్యక్షుడు వెంగడ రమేష్, ఏనుగురాయి సర్పంచ్ నర్సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి ప్రజాపతి చెట్టి ఫాల్గుణకి శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరినొకరు కేక్ పంచుకొని గిరిజన సేవకుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలోముంచింగిపుట్టు మండల కోరం అధ్యక్షులు,వెంగడ రమేష్,ఏనుగురాయి సర్పంచ్ నర్సింగ్ రావు,వైస్ ఎంపీపీ భర్తదేవా,మండల సీనియర్ నాయకులు సన్యాసి, రాజారావు, తిరుపతి,పులిరాజు,కూడదాసు పాల్గొన్నారు.

## సిపిఎం పోరాట ఫలితంగా లక్ష పెంచిన ప్రభుత్వం




**ముంజంగిపుట్టు అస్త్రం ప్రతినిధి:** పివిటిజి పీఎం జన్ మన్ ద్వారా ఇల్లులు మంజూరయిన లబ్ధిదారులకు సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగా ప్రభుత్వం 1 లక్ష రూపాయలు పెంచిందని దానికి కుల,ఆదాయ దృవీకరణ పత్రాలు హౌసింగ్ కార్యాలయాలలోఅందజేయాలని కోరుతూ ఆంధ్ర చేపట్టారు,ఈ పోరాట కార్యక్రమంలో మండలంలోని సిపిఎం నేతలు పాల్గొని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలుపుతున్నాననీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా.త్రినాధ్ తెలిపారు.

## దేవరాపల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రం లో దేవరాపల్లిలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీమహేశ్వరి టైలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘ సభ్యులను ఉద్దేశించి భాస్కరరావు మాట్లాడుతూ టైలర్స్ కు అండగా ఉంటామన్నారు. దేవరాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిర్మించనున్న శ్రీ ఆంజనేయస్వామి నూతన విగ్రహానికి శ్రీమహేశ్వరిటైలర్స్ సంక్షేమ సంఘం సభ్యులు రూ.10,116 విరాళంగా కిలపర్తి భాస్కరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు శంకర్రావు, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వానపల్లి ప్రసాద్, సహాయ కార్యదర్శి డి. ప్రసాద్, కోశాధికారి టి. గణేష్, ఎం.శ్రీను, సాయి, నూకరాజు, శ్రీదేవి, సంతోషి, శ్రీరామ్ పాల్గొన్నారు.


## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** చీడికాడ మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ టైలర్స్ డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్, అర్జున్ ల ఆధ్వర్యంలో చీడికాడ నూకాలమ్మ ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ అభివృద్ధి పై చర్చించారు. అనంతరం సీనియర్ టైలర్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొండలరావు, ఉపాధ్యక్షులు బుచ్చిబాబు, కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం!






**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** ముంచంగిపుట్టు మండలం లో గల శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాటశాలలో లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సి వి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్ మత్స్య రాజు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఈ సందర్భంగా మత్స్యరాజు మాట్లాడుతూ భౌతిశాస్త్రం పితామహుడు సివి రామన్ అలాగే సైన్స్ దినోత్సవం ఒక్క ప్రాముఖ్యత పై విద్యార్థినీ విద్యార్థులకువివరించారు. (1928) ఫిబ్రవరి 28 సుప్రసిద్ధ భౌతిశాస్త్ర వేత్త సి వి రామన్ ఎఫెక్టు ను కనుగొన్నారనిఆయనకు. 1930 లో నోబెల్ బహుమతి గ్రహీత గా దేశంలో పేరు ప్రఖ్యాతలు పొందార ని ఆయన గుర్తు చేశారు. రామన్ సంస్మరణార్థం జాతీయ సైన్స్ జరుపు కోవాలన ప్రతిపాదనను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం సమాచారం జాతీయ మండలి కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచిందన్నారు. ఆమోదం లభించటంతో 1986 నుండి ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపు కోవటం ఆనవాయితీగా మారిందన్నారు.భవిషత్తు లో విద్యార్థులు సి వి రామన్ కు స్ఫూర్తి తో చదివి గొప్ప శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తో శాస్త్రవేత్తలు కావాలని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవ రోజు పుట్టిన స్నేహిత శ్రీ పుట్టినరోజు కావడంతో పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపా ల్ మత్స్యరాజు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్నేహితశ్రీ కి పుట్టినరోజు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ దొన్ను ఝాన్సి కావ్య మనికి రత్నకుమారి సంగీత పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తిస్థాయి బడ్జెట్

### ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉన్న బడ్జెట్

**రాజంపేట అస్త్రం ప్రతినిధి :** అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన ఉందని ఏపీ బడ్జెట్ పై రాజంపేట నియోజకవర్గ సీనియర్ టిడిపి నేత,అన్నమయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల అకాంక్షలను బడ్జెట్ లో పొందుపరిచారని,బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అత్యధిక కేటాయింపులు చెయ్యడం చాలా గొప్ప విషయమని,ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించాలనేది ఎంతో గొప్ప విప్లవాత్మక నిర్ణయం.అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం హర్షణీయం.అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని,రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారు.గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్?లో కేటాయింపులు చేశారని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులుచేశారు. మొత్తం బడ్జెట్?లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశార అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారన్నారు. ఇదే కదా ప్రజా సంక్షేమ పాలన అన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాలలోని విద్యార్థులందరూ వారు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. నీటిని పరిశుభ్రపరిచే నమూనా, పొగ త్రాగటం వల్ల కలిగే హానిని చూపిస్తూ చేసిన ప్రాజెక్టు హైడ్రాలిక్ లిఫ్ట్, కెలీడియో స్కోప్ నమూనాలు ఆకట్టుకున్నాయి. 9వ తరగతి చదువుతున్న టి ఉష మనిషి అస్తిపంజరం నమూనా వేసి తోటి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. పడాల్ దాస్, వై.స్వర్ణలత మాట్లాడుతూ ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ జన్మదినం ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. ఆయనకు 1930 లో నోబెల్ బహుమతి లభించిందని, దేశమంతా విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు, సైన్స్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులకు హెచ్ఎంలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, ఆర్. శివప్రసాద్, డి. శ్రీనివాసరావు, ఎల్ సత్యనారాయణ, శేషుమాంబ, సుశీల రాణి, బి. కనకమహాలక్ష్మి, సూర్య పద్మ, త్రినాధ రావు, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

8
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 1 -3-2025

# ఘగర్ ప్యాక్టరిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : గోవాడ ఘగర్ ప్యాక్టరీని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని, ఘగర్ ప్యాక్టరి సమస్యలపై అసెంబ్లీలో తక్షణమే చర్చ జరపాలని, ఆదునీకరణకు బడ్జెట్ లో నిధులు కేటాయింపులు చేయాలని రెండు నియోజక వర్గాలకు చేందిన వేలాది మంది రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. 24 వేల మంది రైతులు వందలాది మంది కార్మికులు కష్టం తో నడిచే ప్యాక్టరి ఇప్పుడు ఏడు,ఎనిమిది, వేల మిందికి మించి చేరుకు సాగు చేయడం,లేదన్నారు ,ఈసంవత్సరం రైతులకు పూర్తిగా భకాయి చేల్లి స్తారని గ్యారంటీ లెదని తెలిపారు అయిన రైతులు తప్పని పరిస్థితిలలో ప్యాక్టరికి చేరుకు వెస్తున్నారని తెలిపారు ప్యాక్టరి యాజమాన్యం నిర్లక్ష్య ద్వారణితో సక్రమంగా ప్యాక్టరి క్రెషింగ్ నడిపే పరిస్థితి కనించడం లెదన్నారు దింతో రైతులు రోడ్డు ఎక్కి అందోళన చేయ వలసిన పరిస్థితి ఎర్పడిందని తెలిపారు ప్యాక్టరి రైతులు పరిస్థితి రోజు రోజుకు అద్వాన్నంగా తయారు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు, కష్టాల్లో ఉన్న రైతులను కార్మిలను ఆదు కోవసింది పోయి అది కారంలో ఉన్న కూటమి నాయకులే ప్యాక్టరి సక్రమంగా నడపక పోతే రైతులు.కార్మికులు సమస్యలు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యమాలు చేపాడుతామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేసారని అగ్రహారం వ్యక్తం చేశారు,ఏన్నికలు హమిల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జిల్లా లోని అన్ని ఘగర్ ప్యాక్టరిలు ఆదునికరి స్తామని పూర్వ వైభవం తీసుసు వస్తామని రైతులను ఆదు కుంటామని రైతులు ఓట్లుతో గెలిచి ఇప్పుడు నోరు మెదపడం లెదన్నారు, ఇప్పుడు కూటమిలో భాగస్వామ్యం పక్ష మైన చోడవరం జనసేన ఇన్ చార్జి పి వి యస్ ఎన్ రాజు రైతులను మరోసారి మోసం చేయాలని చూసారని తెలిపారు ఉపముఖ్యమంత్రి,పవన్ కల్యాణ్ ద్రుష్టికి ఘగర్ ప్యాక్టరి సమస్యలు తీసుకోని వెల్లి పరిష్కారం చేస్తామని మొన్నటి వరకు పవన్ కల్యాణ్ కు సమస్యలు తెలియ జేసినట్లు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసి ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేసారని తెలిపారు, మరోవైపు బిజెపి బాగస్వామ్య పక్ష రైతు సంఘాలు ఘగర్ ప్యాక్టరి ఆదు కోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రకటనలు చేసారని, తెలిపారు అంటే అదికారంలో ఉన్నది వారె! ఉద్యమాలు చేస్తున్నది వారె? పరిష్కారం చేయాలని రైతులను మోసం చేసె విధంగా ప్రకటనలు చేస్తున్నది వారేనని అన్నారు రైతులు అమాయ కాత్వన్ని అసారగ తీసుకోని రైతులను మోసం చేయాలని కూటమి నాయకులు ప్రయత్నం చేసారని తెలిపారు,రైతులు అన్న రైతులు సమస్యలు అన్న ప్రభుత్వానికి లెక్కెలెదన్నారు,గత సంవత్సరం చేరుకు వేసిన రైతులకు నేలలు తరబడి పని చేసిన కార్మికులకు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో భకాయి చేల్లించడాని అతిగతి లెదన్నారు, రోజులు తరబడి రైతులు ప్యాక్టరి బైట చేరుకు బండ్లుతో నిద్ర హరాలు మానెసి పడిగాపులు కాయ వలసిన పరిస్థితి ఏర్పడి తెలిపారు చివరికి గురువారం రైతులు రోడ్డు ఎక్కి అందోళన చేయవలసిన పరిస్థితి ఎర్పడిందని తెలిపారు, ఇప్పటికైనా కూటమి నాయకులు నాటకాలు కట్టి పెట్టి రైతు కార్మికులు సమస్యలు పరి ష్కరించాలని రైతులకు ఇచ్చిన హమి ప్రకారం ప్రాక్టరిని ఆదుని కరించి పూర్వం వైభవం తీసుకు రావాలని లేదంటే రైతులు అగ్రహనికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని తెలిపారు వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో ఘగర్ ప్యాక్టరి సమస్యలు చర్చ జరిపి ప్యాక్టరి ఆదునికరణకు బడ్జెట్ లో నిదులు కేటాయింపులు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## జాప్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సాగిన లక్ష్మణ్



జీ కే వీధి అస్త్రం ప్రతినిధి: జాప్ జిల్లా కమిటీల నేతృత్వంలో ఏర్పాటు చేసి జూమ్ మీటింగ్ ద్వారా జరిగిన జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ యూనియన్ 2024 , 2025 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర అధ్యక్షునిగా రవీంద్రబాబు (రవితేజ),అడ్వైజర్ కమిటీ చైర్మన్ఉప్పల లక్ష్మణ్ నియమితులయ్యారు.అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం రిపోర్టర్ సాగిన లక్ష్మణ్ రాష్ట్రఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా సాగిన లక్ష్మణ్ మాట్లాడుతూ జాప్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి రాష్ట్ర జాప్ యూనియన్ రుణపడి ఉంటాను అని అల్లూరి జిల్లా యూనియన్ తరపునబలోపేతానికి కృషి చేస్తూ జిల్లా కమిటీ సమస్యలపై దృష్టి పెట్టి రాష్ట్ర కమిటీకి తీసుకు వెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని లక్ష్మణ్ తెలిపారు. గూడెం కొత్తవి మండల పాత్రికేయుల సంఘం ఆయనను అభినందించారు.

## ఆస్పత్రిలో ప్రసవానికి నిరాకరించిన గిరిజన మహిళ

**వైద్యులపై తిరగబడిన గర్భిణీ భర్త**

**అవగాహన కల్పించి ఆసుపత్రికి తరలించిన వైద్య సిబ్బంది.**



జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి: మండలంలోని జీ.కే వీధి పంచాయతీ పీ.కే గూడెం గ్రామానికి చెందిన గేమ్మెల కొసాయి (36)నిండు గర్భిణీ నెలలు నిండిపోవడంతో కానుక సమయం వచ్చింది.దీంతో జికే వీధి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది గ్రామానికి వెళ్లి గర్భిణీకి అంబులెన్స్ లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గర్భిణీ కి వైద్యాధికారి అచ్యుతరావు వైద్య పరీక్షలు నిర్వహించగా ప్రసవ సమయం దాటిపోవడంతో ఉమ్మాల నీళ్లు బయటకు పోయాయని గుర్తించారు.వెంటనే వైద్యాధికారి స్పందించి చింతపల్లి ప్రభుత్వాసుపత్రికి స్కానింగ్ నిమిత్తం తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా మెరుగైన వైద్యం నిమిత్తం నర్సీపట్నం తరలించాలని వైద్యులు నిర్ణయించారు. ఇంతలోనే తన భర్త కుసోనో నిరాకరించి వారి సొంత గ్రామానికితీసుకువెళ్లిపోయారు.మరల వారి గ్రామానికి శుక్రవారం ఉదయం జీకే వీధి వైద్యాధికారి అచ్యుతరావు,రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, సూపర్వైజర్ మహిళా పోలీసు, సచివాలయ సిబ్బంది చేరుకొని ఆసుపత్రికి తరలించి కాన్పు చేస్తామని గర్భిణీకి ఆమె భర్తకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. మేము ఎక్కడికి రామని మొండిగా వ్యవహరిస్తూ వైద్య అధికారి సిబ్బంది ఐ సి డి ఎస్ అధికారులపై తిరగబడి నానా దుర్భాషలాడారు. అనంతరం గ్రామ పెద్దలు పేసా కమిటీ చైర్మన్ వైద్యాధికారి సిబ్బంది మరల సున్నితంగా నచ్చజెప్పి అంబులెన్స్ లో జీకే వీధి ఆసుపత్రికి తరలించారు. ముందుగా వైద్యాధికారి అచ్యుతరావు గర్భిణీ కి పంపుతున్నట్లు నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గైనకాలజిస్ట్ తో మాట్లాడి అక్కడే కాన్పు వేసేలా చూడాలని విశాఖ కేజీ చికిత్స అరుణించవద్దని కోరారు. వైద్య సేవలు అందిస్తామని గర్భిణీని పంపించాలని సూచించారు. అయితే తన భర్త ఎక్కడికి పంపవద్దని నా భార్యని ఎక్కడికైనా పంపితే మీ అంతు చూస్తానని ఆస్పత్రి ఆక్కడ ఎలా ఉంటాదో అని వైద్య అధికారి సిబ్బందికి బెదిరింపులు గురి చేశారు. నీ భార్యని చింతపల్లి ఆసుపత్రికి తరలిస్తున్నామని నర్సీపట్నం కాదని వైద్యాధికారి సిబ్బంది నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. నేను చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర కాస్తాను ఎవరు నా భార్యని పంపిస్తారో చూస్తానని వైద్యాధికారిపై ఎదురుదాడికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా వైద్యాధికారి అచ్యుతరావు దానికి విలేకరులతో మాట్లాడుతూ గర్భిణీ ని వైద్య సేవ నిమిత్తం పంపించేందుకు తన భర్త నిరాకరించి మాపై ఎదురుదాడి చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ సమస్యని సున్నితంగా అధిగమించి గర్భిణీని నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారని ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు.

## రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్,**

**ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయసైన్స్ దినోత్సవం**




చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో " సర్ సివి రామన్ ఎఫెక్ట్ ఫలితం" అంశంపై పరిశోధన,నోబుల్ బహుమతి పొందిన సందర్భంగా1957 ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి, భౌతిక శాస్త్ర విభాగం ఇతర సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్ సివి రామన్ ఎఫెక్ట్ పరిశోధనలు చేసి భారతీయులు గర్వపడే విధంగా సర్ సివి రామన్ నోబుల్ శాస్త్ర బహుమతిని పొందిన సందర్భంగా భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించి%శీ%ది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మాట్లాడుతూ "సర్ సివి రామన్ ఎఫెక్ట్ ఫలితం" భారతీయుల గర్వపడే విధంగా పరిశోధన నిర్వహించి, నోబెల్ శాంతి బహుమతిని పొంది ఇతర దేశస్థులకు భారతీయులు ఎక్కడా తీసిపోరని నిరూపించిన గొప్ప భారతీయ శాస్త్రవేత్తని, రామన్ జీవితం చదివి, చూసి విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర విభాగం హెచ్ఓడి సిహెచ్ సుధీర్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు విద్యార్థులకు అవగాహన కలిగించడం వలన వారిలో స్ఫూర్తి పొంది, పరిశోధనలకు దారితీస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీబీ సత్యవతి, డాక్టర్ రత్నభారతి రామన్ జీవితము ఆయన పరిశోధనలు, వారి యొక్క ఉన్నత స్థితులను గురించి వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం రఫీద్దీన్,డబ్ల్యూఈసీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

## రమణ హత్య కేసులో ఇద్దరు మహిళలు అరెస్ట్

**అక్రమ సంబంధీకురాలే హంతకురాలు**

**కేసు వివరాలు వెల్లడించిన సిఐ పైడపునాయుడు**




దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని రైవాడకు చెందిన లారీ డ్రైవర్ వారాది రమణ (36) ను ఇద్దరు మహిళలు ఈ నెల 28న హత్య చేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ అయ్యింది. అనుమానస్పద మృతిగా నమోదు చేసిన ఈ మృతి కేసుని హత్య కేసుగా మార్చినట్లు కె.కోటపాడు సీఐ పైడపునాయుడు తెలిపారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలను ఆయన శుక్రవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. ఆయన కథనం ప్రకారం లారీ డ్రైవరుగా పనిచేసే రమణతో అదే గ్రామానికి చెందిన మోసూరు చెల్లయ్యమ్మ(47) తో గత కొన్నేళ్లుగా అక్రమ సంబంధం ఉంది. మద్యం అలవాటున్న రమణ తరుచూ ఆమెతో గొడవ పడే వాడు. ఈ నెల 23న మధ్యాహ్నంపూటుగా మద్యం తాగి చెల్లయ్యమ్మ ఇంటికి వెళ్లి ఆమెతో గొడవకు దిగాడు. ఇద్దరు కొట్టుకోవడంతో గ్రామస్తులతో పాటు చెల్లయ్యమ్మ మేనలుడైన దేవరాజు అక్కడకు వెళ్ళిఇద్దరికి సర్ది చెప్పి అక్కడ నుంచి రమణను పంపించివేశారు. రమణ తనతో గొడవ పడిన విషయాన్ని చెల్లయ్యమ్మ ఎస్. కోటలో ఉన్న తన అక్క కూతురైన కోసూరులక్ష్మి (36)కి చెప్పి ఆమెను అదే రోజు సాయంత్రానికి రైవాడలోని తన ఇంటికి రప్పించింది. మద్యం మత్తులో ఉన్న రమణ అదే రోజు రాత్రి మరలా చెల్లయ్యమ్మఇంటికి వచ్చి గొడవ పడి ఆమెను కర్రతో కొట్టి తన ఇంటికి వెళ్లిపోయాడు. రమణ వేధింపులతో విసిగిపోయిన చెల్లయ్యమ్మ అతడిని హతమార్చదానికి తన అక్కకూతురైన లక్ష్మితో పథకం వేసింది. రాత్రి 11-12 గంటల సమయంలో తమ ఇంటికి ఎదురుగా ఉన్న రమణ ఇంటికి ఇద్దరు కలిసి వెళ్లారు. మద్యం మత్తులోనిద్రిస్తున్న రమణ తలపై తమ వెంట తెచ్చుకున్న కర్రతో చెల్లయ్యమ్మ బలంగా కొట్టింది. దీంతో రమణ కేకలు వెయ్యడంతో పక్కనే తలగడతో అతడి మొహంపైఅదిమిపట్టుకుని ఊపిరాడకుండా చేసింది. అదే సమయంలో అతడి చేతులు కదపకుండా చెల్లయ్యమ్మ అక్క కూతురు లక్ష్మి పట్టుకుంది. అతడు చనిపోయినట్లునిర్ధారించుకున్న తరువాత ఇద్దరు రమణ ఇంటి నుంచి జారుకున్నారు. మృతుడి తల్లి చినమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ హత్య కేసులో ఇద్దరు నిందితులు నేరాన్ని అంగీకరించడంతో ఇద్దరు మహిళల్ని శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. విలేకరులసమావేశంలో దేవరాపల్లి ఎస్ఐ టి. మల్లేశ్వరరావు ఉన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నేటి నుంచి ఈనెల 18 వరకు పరీక్షల నిర్వహణ**

**చీఫ్ సూపరిండెంట్ ఎస్.నిర్మల వెల్లడి**



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : దేవరాపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కళాశాల చీఫ్ సూపరిండెంట్ ఎస్. నిర్మల, డెవలప్మెంట్ ఆఫీసర్ ఎన్ ఎస్ వి కేశవరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. మార్చి 1వ తేదీ( నేటి ) నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయని పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 8.30 గంటలకు పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని అన్నారు. శనివారం (నేడు ) తెలుగు -1, హిందీ -1, సంస్కృతం-1, జి ఎఫ్ సి -1 పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్ష కేంద్రానికి 257 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు కేజీబీవీ, బిఆర్ అంబేద్కర్ తెనుగుపూడి గురుకుల కళాశాల విద్యార్థులు, శారద శ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు కోసం పది రూములు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరక్కుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.